శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



# బుచ్చికి బాక్స్‌టైపు బ్రిడ్జి లేదు : ఫ్లైఓవర్ బ్రిడ్జి రాదు

### తేల్చి చెప్పిన హైవే అధికారులు



**బుచ్చి డిసెంబర్ 28 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీకి బాక్స్‌టైపు బ్రిడ్జిగాని, ఫ్లైఓవర్ బ్రిడ్జి గాని సెంక్షన్ కాలేదని నేషనల్ హైవే అధికారులు తేల్చి చెప్పారు. నేషనల్ హైవే అధికారులతో ప్రభాతవార్త ఈవిషయం ప్రస్తావించగా మున్సిఫాల్టీలలో హైవే రోడ్డుకి బాక్స్‌టైపు బ్రిడ్జిలు,ఫ్లైఓవర్లు మంజూరు కావని వారు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల ప్రకారం హైవే రోడ్డులలో బాక్స్‌టైపు, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు మంజూరు కావని వారు పేర్కొన్నారు.బుచ్చిరెడ్డిపాళెంకి బాక్స్‌టైపు బ్రిడ్జి, ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దని గతంలో పంచాయితీలు తీర్మానం కూడా చేసి ఉన్నాయి.బుచ్చిరెడ్డిపాళెంకి భవిష్యత్తులో బైపాస్ రోడ్డు వచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టి కేంద్రం దృష్టికి తీసుకొని వెళితే బైపాస్ రోడ్డు మంజూరు అవుతుందని వారు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీకి ఎటువంటి బ్రిడ్జిలు మంజూరు కాలేదని వారు స్పష్టం చేశారు.

## సుందర రామయ్యకి నివాళులర్పించిన సోమిరెడ్డి



**నెల్లూరు, డిసెంబర్ 28, ప్రభాత వార్త -వైద్యం** నెల్లూరు కిసాన్ నగర్‌లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ మామ పొన్నబోయిన సుందరరామయ్య చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్సీ సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాళులర్పించారు. ఆయన కుమారుడు ఓంప్రకాష్ యాదవ్‌ని పరామర్శించారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో పాటు టీడీపీ నాయకులు ఉన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు కార్పొరేషన్ లో నివాళి





**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 28,ప్రభాతవార్త :** మాజీ ప్రధాని, పద్మ విభూషణ్ మన్మోహన్ సింగ్ మృతికి నెల్లూరు నగరపాలక సంస్థ ఘనంగా నివాళులర్పించింది. మేయర్ స్రవంతి, కమిషనర్ సూర్యతేజలు శనివారం కార్పొరేషన్ ప్రాంగణంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నిజాయితీపరునిగా, నిరాడంబరునిగా, ఆర్థిక వేత్తగా సంక్షోభంలో భారతదేశాన్ని అభివృద్ధి పదంలో తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు మన్మోహన్ సింగ్ అని వారు కొనియాడారు. ప్రపంచంలో భారతదేశం ఆర్థికంగా అగ్ర స్థానంలో నిలబడేందుకు ప్రధాన కారకుడు మన్మోహన్ సింగ్ అని, పేదల ఆకలిని తీర్చేందుకు ఎస్ఆర్ఎసిఎస్ పథకం, విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఎస్.ఈ.జెడ్, ఆధార్, మహిళలకు ఆస్తి హక్కు చట్టం లాంటి అనేక పథకాలను తీసుకొని వచ్చిన ఆదర్శనీయుడు మన్మోహన్ సింగ్ అని ప్రశంసించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డి.సి.పి పద్మజ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాత్రిళ్ళు దీపాలను పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 28,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ శుక్రవారం రాత్రి స్థానిక వేదాయపాలెం ప్రాంతాములో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ వార్మ్ వీధి దీపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో కమిషనర్ మాట్లాడుతూ విద్యుత్ దీపాలకు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే స్థానిక సచివాలయంలో తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా జంక్షన్‌ల, ప్రధాన మార్గాల మలుపుల వద్ద హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.

## తండ్రిని నరికి చంపిన కొడుకు



**కొడవలూరు, (విడవలూరు) డిసెంబర్ 28, ప్రభాత వార్త :** కన్న తండ్రిని అతి దారుణంగా గొడ్డలితో నరికి చంపిన సంఘట నమండలం యల్లాయపాలెం గ్రామం లోని తాళ్లమెట్ట ఎస్టీ కాలనీలో చోటుచే సుకు ంది. పొట్లూరు పోలయ్య (65) అనే వ్యక్తిని కన్న కొడుకు చంపిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం తెలుసుకున్న కొడవలూరు పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.సీఐ సుంరేంద్రబాబు తెలిపిన వివరాలు యల్లాయపాలెం గ్రామంలో పొట్లూరు పోలయ్య కుటుంబంతో కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో చిన్న గొడవ జరుగుతున్న సమయంలో కుమారుడు సుబ్రహ్మణ్యం తండ్రి పోలయ్యను గొడ్డలితో నరికి అక్కడ నుండి పరారయ్యాడు. నిందితుడు అప్పుడప్పుడు మెంటల్ గా ప్రవర్తిస్తారని గ్రామస్తులు విచారణలో తెలిపినట్లు ఆయన తెలియజేశారు. అంతకముందు హత్య జరిగిన ప్రాంతాన్ని డి.ఎస్.పి ఘట్టమనేని శ్రీనివాసరావు హత్యకు గల కారణాలను స్థానిక పోలీసులను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## వేదాయపాలెం సిఐగా శ్రీనివాసులు రెడ్డి



**నెల్లూరు క్రైమ్ డిసెంబర్ 28, ప్రభాతవార్త :** వేదయపాలెం పోలీస్ స్టేషన్ సిఐగా పి శ్రీనివాసులు రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఆర్ఎస్ కిషోర్ కుమార్ రేంజ్ విఆర్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో బి శ్రీనివాసులు రెడ్డి కొత్త సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో నేరాల నియంత్రణకు ప్రజల సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు.

## కండలేరులో 57.184 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం (రాపూరు), డిసెంబరు 28, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో శనివారం ఉదయానికి57.184 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల.కండలేరు వరద కాలువ ద్వారా 1100 క్యూసెక్కులు,వరదనీటి రూపేణా 220 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1320 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా జలాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జలాశయం హెడ్ రెగ్యులేటర్ నుండి 595 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 110 క్యూసెక్కుల చోప్పున మొత్తం 715 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

# వైసీపీ ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దేందుకే రెవెన్యూ సదస్సులు

- రీసర్వే కారణంగా ప్రతి ఊరిలో కుప్పలుతెప్పలుగా భూసమస్యలు
- పోర్టు రోడ్డు పక్కన 57 ఎకరాల భూములు కాకాణి అల్లుడికి దారాధత్తం
- ల్యాండ్ గ్రాబింగ్ యాక్టుతో భూఅక్రమార్కుల ఆటకట్టిస్తాం రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి






**ముత్తుకూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలం తాళ్లపూడి రెవెన్యూ సదస్సులో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూఅక్రమాలే అని అన్నారు. ప్రజలెవరూ కోరుకోని రీ సర్వే పేరుతో కొత్త వివాదాలు తెచ్చారన్నారు. రాళ్ల మీద పేర్లు, పాసు పుస్తకాల మీద ఫొటోలు వేసుకోవాలనే పిచ్చితో భూరికార్డులను గందరగోళంగా మార్చారని తెలిపారు. ఏ ఊరికి వెళ్లినా రీసర్వే పేరుతో తమ భూముల విస్తీర్ణాన్ని తగ్గించేశారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులను మా కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. రెవెన్యూ అధికారులు ప్రతి గ్రామానికి వెళ్లి ఓపికగా అర్జీలు స్వీకరిస్తున్నారు. రైతుల నుంచి స్వీకరించిన ప్రతి ఆర్జీని ఆర్టీజీఎస్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ చేస్తున్నారు. ప్రతి సమస్యను నిర్ణీత సమయం లోపు పరిష్కరించే అంశాన్ని స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే పర్యవేక్షిస్తున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దుర్మార్గమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసేసిందని పేర్కొన్నారు. రీ సర్వేలపై జగన్మోహన్ రెడ్డి పేర్లు, పాసు పుస్తకాలపై ఫొటోలను తొలగించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కూడా త్వరలో అమలులోకి రానుంది. భూఅక్రమాలకు పాల్పడిన వారందరూ జైలు ఊచలు లెక్కపెట్టాల్సిన పరిస్థితి రాబోతోంది. మదనపల్లి ఫైల్స్ కు మించి అక్రమాలు సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగివున్నాయి. అప్పటి ఎమ్మెల్యే అండ చూసుకుని చాలా మంది పెద్ద రెడ్లు ఇష్టారాజ్యంగా భూఅక్రమాలకు పాల్పడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పులకు కాకాణి సొంత మండలం పొదలకూరులో ఇద్దరు తహసీల్దార్లు సస్పెన్షన్ కు గురయ్యారు. దీనికి సమాధానం ఎవరు చెబుతారు. మనుబోలు మండల పరిధిలో చెన్నై కోల్ కతా జాతీయ రహదారి పక్కన విలువైన భూములను అన్యాక్రాంతం చేశారు. కృష్ణపట్నం పోర్టు రోడ్డులో ఎకరా రూ.1.50 కోట్లు విలువ చేసే 57 ఎకరాల భూమిని రూ.15 లక్షల చొప్పున అల్లుడి కంపెనీ పేరున రాసేసుకున్నాడని అన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అమలులోకి రాగానే ప్రతి అక్రమ బాగోతాన్ని వెలుగులోకి తెస్తాం. ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, జనసేన సర్వేపల్లి నియోజకర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, శ్రీనివాసులు రెడ్డి, రమణ రెడ్డి, సునీల్ యాదవ్, పరశురాం, కృష్ణయయ, పల్లికొండ సీనయ్య, పొట్టెంపాడు, పైనాపురం, పంటపాలెం, బ్రహ్మదేవం సాగునీటి సంఘం అధ్యక్షులు పార్లపల్లి శ్రీనివాసులు రెడ్డి, ముసునూరు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు మురళీధర్ రెడ్డి, ఆలూరు విష్ణువర్ధన్ రావు, పైనపురం సర్పంచ్ కావలి విజయకుమార్, సాగునీటి సంఘ ఉపాధ్యక్షులు నరసారెడ్డి, వివేకానంద రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కావలిలో హోరెత్తిన ఇస్కాన్ కృష్ణబలరామ్ రథయాత్ర

### వివిధ నృత్యాలతో దద్దరిల్లిన కావలి పురవీధులు

### రథయాత్రముందు నడిచిన ఎమ్మెల్యే దగుమాటి







**కావలి, డిసెంబర్28 ప్రభాతవార్త** కావలి పట్టణంలో ఇస్కాన్ సంస్థాపక ఆచార్యులు ఏసిభక్తివేదాంత ప్రభుపాద 9వ శ్రీశ్రీ గౌరనితాయ్ (కృష్ణ-బలరామ్) రథయాత్ర కావలిపట్టణంలో శనివారం రాత్రి హోరెత్తింది. వివిధ సాంస్కృతిక నృత్యాలతో పట్టణ పుర వీధులు హరేకృష్ణ నామస్మరణతో దద్దరిల్లింది. రథయాత్రముందు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నడుస్తూ అందరిని ఆకట్టుకున్నారు. ప్రతి ఒక్కరిని పలుకరించారు. ఆయన నడవడంతో జనం రద్దీగా మారింది. ఇస్కాన్ సభ్యుల హరేకృష్ణ నామస్మరణహోరులో కేరళనృత్యాల వాయిద్యాలతో, వేషధారణలతో కోలాటనృత్యాలతో ఈ రథయాత్ర కావలి బృందావనం హౌసింగ్ కాలనీనుంచి ప్రారంభ మైంది. ఈ రథయాత్రకు ఎమ్మెల్యే దగుమాటి జెండా ఊపి ప్రారంభించారు. చిన్నారుల కోలాట నృత్యాలు, సీతీకోకచిలుక వేషధారణలతో నృత్యాలు, విఘ్నేశ్వరుడు ఆశీర్వాదం, శ్రీకృష్ణుడు బృందం అభినయం, ఆంజనేయస్వామి వేషధారణలతో రథయాత్ర, భక్తిపారవశ్యంలో మునిగింది. రథయాత్రలో మహిళలు, పట్టణ ప్రజలతో ఎమ్మెల్యే దగుమాటి మమేకమై నడిచారు. సాంప్రదాయ దుస్తుల్లో ఎమ్మెల్యే అందరిని ఆకట్టుకున్నారు. పూల అలంకరణలమధ్య కృష్ణబలరామ రథయాత్రను అందరూ దర్శించుకుని తరించారు. ఈ రథయాత్ర కావలి ట్రంకు రోడ్డు, ఆర్‌టిసి, ఉదయగిరి జంక్షన్, వెంకటేశ్వర థియేటర్, లత థియేటర్ల రోడ్డు, కృష్ణం రైస్‌మిల్లు, వాయినం దన ప్రెస్‌వీధి, జెండావీధిమీదుగా దొడ్ల మనోహ ర్‌రెడ్డి నారాయణ కళ్యాణ మండపానికి రథయాత్ర చేరింది. విద్యుత్ దేదీప్యమాన అలంకారాలమధ్య హరినామస్మరణ నృత్యాల హోరులో రథయాత్ర కావలిని ఎంతగానో ఆకట్టుకుంది. దర్శించుకున్న జనం తరించారు. భారీ పోలీసు బందోబస్తుమధ్య కిక్కిరిసిన జనసమూహంలో రథయాత్ర సాగింది. కావలి డిఎస్పీ పి.శ్రీధర్ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు, పోలీసుసిబ్బంది భారీగా పాల్గొని రథయాత్రకు ఎటువంటి ఆటంకంలేకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు. రథయాత్రలో భక్తులకు ప్రసాదాలు అందచేశారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు దోహదపడండి

### అదనపు కమిషనర్ నందన్





**నెల్లూరు కార్పొరేషన్,డిసెంబర్ 28,ప్రభాతవార్త:** వ్యాపార వాణిజ్య రంగాల ద్వారా ఆర్థిక స్వయం ప్రతిపత్తిని సాధించి మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు మెప్మా రిసోర్స్ పర్సన్ (ఆర్.పి) సిబ్బంది దోహదపడాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ సూచించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలుపై రెండు బృందాలకు శిక్షణ తరగతులను శనివారం కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు. శిక్షణా తరగతుల్లో అదనపు కమిషనర్ నందన్ పాల్గొని సిబ్బందికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మెప్మా వంద రోజుల కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు, అన్ని విషయాలను అవగాహన చేసుకుని ప్రగతి సాధించాలన్నారు. మెప్మా ద్వారా మహిళాల జీవన ఉపాధి మెరుగు పరచి మహిళా పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే ధ్యేయంగా ఆర్పీలు పనిచేయాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ. రాధమ్మ ఆకాంక్షించారు. లో టి.పి.ఆర్.ఓ. బాలకృష్ణ టీ.ఈ. లు అంకయ్య, సుధాకర్, కాంతయ్య, సి.ఎం.ఎం.లు కవిత, జరీనా, సి.ఓ.లు, రిసోర్స్ పర్సన్స్ లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం వలేటివారిపాలెం మండలం నలదలపూరు గ్రామానికి చెందిన కుంచాల కొండమ్మ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తూ మరణించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధి హామీ పథకంలో మరణించిన కుటుంబానికి ప్రభుత్వం తరుపున 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు అయింది. సంబంధిత చెక్కును శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మృతుని కుమారుడు కుంచాల అంకులు్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు డైరక్టర్ జే.బాబురావు, ఏపీవో మహేష్, నాయకులు మన్నం కృష్ణ, మన్నం ఉమామహేశ్వరరావు, కంద్రా శ్రీను, బత్తిన కృష్ణారావు పాల్గొన్నారు.

## కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలి

### జిల్లా ఎస్పి కృష్ణకాంత్



**చేజర్ల డిసెంబర్ 28ప్రభాతవార్త :** పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులకు సంబందించి దర్యాప్తును వేగవంతం చేయాలని జిల్లా ఎస్పి జి.కృష్ణకాంత్ ఆదేశించారు. చేజర్ల పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఆయన ఆఖస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని మ్యాప్,క్రైమ్ చార్ట్‌ను ,గ్రేవ్ కేసుల రికార్డులను పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని వివాదాలు ప్రముఖల పండుగలు తదితర విషయాలపై ఆరా తీశారు. అనుమానాస్పద మరణాలు, మహిళా సంబందిత కుటుంబ తగాదాలు, మిస్సింగ్ కేసులు సత్వరమే స్పందించాలని సూచించారు. దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టి రికవరిపై దృష్టి సారించాలని అన్నారు. పోలీసు సిబ్బంది అధికారుల సంక్షేమం,సమస్యలపై ఆరా తీశారు. పాఠశాలలో ,కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వేమారెడ్డి, ఎస్ఐ తిరుమలరావు సిబ్బంది ఉన్నారు.

## నానో యూరియా వాడండి



**బిట్రగుంట డిసెంబర్ 28 ప్రభాతవార్త:** రైతులు యూరియాకు బదులు నానో యూరియా వాడుకోవాలని కావలి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నాగరాజు తెలిపారు. మండల ంలోని చెంచులక్ష్మి పురం నాగులవరం గ్రామాల్లో శనివారం పర్యటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యూరియా బస్తా బదులు నానో యూరియా1/2 డబ్బా ఎకరాకు ఒకటి చొప్పున వాడుకోవచ్చు అన్నారు దీనివల్ల రవాణా ఖర్చు ఆదాయమే కాకుండా స్ప్రే తో చల్లితే వరి మొక్క అడుగు వరకు వెళ్లి వృధా కాకుండా మొక్క ఎదుగుదలకు ధోహద పడుతుందన్నారు ఇంకా రైతులకు వరి,వేరుశనగ పంటలకు సంబంధించిన చీడపీడల నివారణకు పలు సూచనలు ఇచ్చారు ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారిని విజయలక్ష్మి వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు

## గాలివీడు ఎంపిడిఓ జవహర్‌బాబుపై దాడికి నిరసన



**కావలిరూరల్, డిసెంబర్28 ప్రభాతవార్త :** అన్నమయ్యజిల్లా గాలివీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అయిన జవహర్‌బాబుపై జరిగిన దాడికి నిరసనగా శనివారం కావలి మండలపరిషత్ కార్యాలయంనందు నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సిహెచ్.శ్రీదేవి పాల్గొని మాట్లాడారు. ఎంపిడిఓ జవహర్‌బాబుపై దాడి అనేది చాలా హేయమైన చర్యఅని దీనిని తీవ్రంగా ఖండించడం జరుగుతుందని తెలియచేశారు. దాడికి పాల్పడిన నిందుతులపై వెంటనే తగినచర్యలు చేపట్టాలని డిమాండ్‌చేయడం జరిగింది. ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ మరియు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామంత్రి వెంటనే స్పందించి బాధితుడిని పరామర్శించి నిందుతులపై తగినచర్యలు చేపడతామని హామీ ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయసిబ్బంది మరియు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న మర్రిపాడు మండల నాయకులు



**మర్రిపాడు, డిసెంబర్28,ప్రభాతవార్త:** టిడిపి కార్యకర్తల కుటుంబాల భీమా , పిల్లల చదువు లు, ఆర్థిక సాయం, నైపుణ్యం, శిక్షణ, ఉపాది అవకాశలు వంటి ప్రయోజనాల కోసం జరుగు తున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనా రాయ ణరెడ్డి సమక్షంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పుట్టం బ్రహ్మానందరెడ్డి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. వనిపెంట సుబ్బారెడ్డి, బిజివేముల సురేంద్రనాథ్‌రెడ్డి, వేమూరి సుబ్బారావు, శేషం హజరత్‌బాబు, ఆవుల పోలు ప్రసాద్‌యాదవ్, దువ్వూరు రవికుమార్, ముప్పాళ్ళ వెంకటచౌదరి.

## శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 60వేలు నగదు విరాళం



**ఆత్మకూరు, డిసెంబర్28,ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలో ఇటీవల మృతిచెందిన 6మంది కుటుంబ సభ్యుల కు శ్రీసాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ అధినేత, నిత్యాన్నదాత కంచిపరమే శ్వరరెడ్డి ఆధ్వర్య ంలో శనివారం ఒక్కొక్కరికి 10వేల రూపాయల వంతున మొత్తం 6 మందికి 60వేల రూపాయలను అందజేశారు. సంవత్సరం పైగా ఆత్మకూరు పట్టణంలో మృతి చెందిన వారి కర్మకాండల ప్రక్రియ కోసం శ్రీసాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచిపరమేశ్వరరెడ్డి 10వేల రూపాయల వంతున ఆర్థికసహాయం అందజేస్తున్నారు. 3వ వార్డులోని కొండిపోగు శ్రీనివాసులు, 14వ వార్డులోని షేక్ షాహిదా, 16వ వార్డులోని షేక్ ఖాసిం, షేక్ ఖాదర్‌బాషా, 22వ వార్డులోని దివానం ప్రసాద్, 23వ వార్డులోని ఏండేటి గోపాలయ్య కుటుంబ సభ్యులకు 10వేల రూపాయల వంతున అందజేశారు. కష్ట కాలంలో ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో డెట్ ఫ్రీజర్, కైలాసరథం, పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించిన కంచి పరమేశ్వర్‌రెడ్డికి జీవితకాలం రుణపడి ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ



**మర్రిపాడు,డిసెంబర్28,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని డిసిపల్లి టోల్‌ప్లాజా వద్ద శనివారం ఎస్ఐ శ్రీనివాసరావ్ తన సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన సరైన పత్రాలు , మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వాహనదా రులపై కేసులు నమోదు చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్రవాహదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించాలన్నారు. ఆట్లో పరిమితికి మించి ఎక్కువమంది ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతీయరహదారులపై గేదెల వలన ప్రమాదాలు జరిగితే బాధిత గేదెల యజమానులపై కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## ఎంపిడిఒపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**వింజమూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం ఎంపిడిఒ గా పనిచేస్తున్న జవహర్‌బాబుపై దాడిచేసిన వారి ని కఠినంగా శిక్షించాలని వింజమూరు ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎంపిడిఒ కె.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు చట్టపరిధిలోని నియమనిబంధనలకు కట్టుబడి విధులు నిర్వహిస్తారని , నిబంధనలకు విరుద్ధంగా పనిచేయాలని బెదిరించడం , దాడులకు దిగడం సరికాదన్నారు. ఎంపిడిఒపై జరిగిన దాడి హేయమైన చర్య అని భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగులపై ఇటువంటి చర్యలకు పాల్పడకుండా ఉండాలంటే దాడికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఎంపిడిఒ పై దాడి జరిగిన సంఘటనను తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ వెంటనే స్పందించి బాధితుడిని పరామర్శించి దాడిచేసిన వారిపై తగిన చర్యలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ టి.వీరప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ ఆర్.సురేష్, కార్యాలయ సహాయకురాలు కె.రుూన్సీ, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులురెడ్డి, ప్రసన్నకుమారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కిరణ్, శ్రీరాములు , నాగరాజు, రాంబాబు, మధు, భరత్ , హౌసింగ్ వర్క్‌ఇన్స్‌పెక్టర్ సందీప్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వం కొండంత భరోసా

**ఉలవపాడు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తలకు కొండంత భరోసా అని మండల టీడీపీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు అన్నారు. మండల కేంద్రమైన ఉలవపాడులో శనివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీకి లేనంత కార్యకర్తల బలం, ఆదరణ ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. సభ్యత్వ నమోదుకు కార్యకర్తలు పెద్దఎత్తున స్వచ్ఛందంగా నమోదు చేసుకుంటున్నారు. కార్యకర్త ధైర్యంగా ఉంటే పార్టీ దృఢంగా ఉంటుందని తద్వారా రాష్ట్రం పటిష్టంగా ఉంటుందని తెలిపారు.

## మాలకొండ ఆదాయం రూ.9లక్షలు



**వలేటివారిపాలెం డిశంబరు 28, ప్రభాతవార్త :** మండ లంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. తద్వారా సా ్వమివారికి రూ. 9,05,080ల మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్ధప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శ నతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.6,700లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ. 21,600లు, వివాహాల నిర్వహణ వలన రూ.1,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ. 29,800 లు, వాహనపూజల వలన రూ.2,620లు, ప్రత్యేకదర్శనం రూ.2,27,200లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.580లు,రూముల అద్దెలు రూ.25,620లు,కవర్లు అమ్మకం వలన రూ. 6,300లు ,అన్నదానం నిమిత్తం రూ. 4,22,869లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,45,675లు విరాళాలు 15,116లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

## ప్రీ స్కూల్ హాజరు పెంచాలి



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త** :అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసించే వారి హాజరు శాతాన్ని మరింత పెంచేలా అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సీడీపీవో జ్యోతి తెలిపారు. కోవూరు ప్రాజెక్టు పరిధిలో శని వారం సెక్టార్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య ంగా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త ప్రభుత్వం నిర్దేశించిన వేళలను తప్పక పాటించాలన్నారు. అదేవిధంగా ప్రతి నెల 10వ తేది లోగా అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారుల బరువు, ఎత్తు తూచి ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై మరింత అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకో వాలన్నారు. చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించాలని ఈ సందర్భంగా ఆమె తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసీ ల్దార్ నిర్మలానంద బాబా తెలిపారు. కోవూరు మండలం మోడేంగుట గ్రామ పంచాయతీలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొలాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ఈ సదస్సులను ఉపయోగించుకుని వాటిని సకాలంలో పరిష్కరించుకోవాలన్నారు. తేలికపాటి రెవెన్యూపరమైన సమస్యలు ఉంటే వాటిని నిశితంగా పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకు ంటున్నామన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 5 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీధర్‌నాయుడు, దాసరి మురళి, గ్రామ సర్వేయర్లు, తదితరులు ఉన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** కోవూరు లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శని త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏసీసీ కన్వెన్షన్ సెంటర్ అధినేత అనపల్లి అశోక్‌రెడ్డి వారి సతీమణి సులోచనమ్మ జ్ఞాపకార్థం 150 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ స్థాయిలో అన్నదానం



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** కోవూరు లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శని త్రయోదశి పర్వదినం సందర్భంగా ఏసీసీ కళ్యాణ మండపం అధినేత అనపల్లి అశోక్‌రెడ్డి సతీమణి సులోచనమ్మ జ్ఞాపకార్థం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వికలాంగుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా చర్యలు



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త** :కోవూరు మండలంలోని పలు ప్రాంతాల్లో ఐఈఆర్‌టీ ద్వారా మానసిక , శారీరక వికలాంగులకు ఇంటి దగ్గరే వారికి వివిధ రకాల యాక్టివేట్స్‌ను సంబంధిత ఐఈఆర్‌టీ కోఆర్డినేటర్ మహేష్ ద్వారా వారంలో నాలుగు రోజుల పాటు వారి ఇంటి దగ్గరే నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలను శనివారం మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ పరిశీలన చేపట్టారు. ఇటువంటి మానసిక , శారీరక వికలాంగుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను మరింత వెలికి తీసేలా ఐఈఆర్‌టీ కోఆర్డినేటర్ మహేష్ చర్యలు తీసుకోవడం పట్ల ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## ఆదివారం విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు పనిచేస్తాయి



**కోవూరు , డిసెంబరు28 ప్రభాతవార్త :** ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని అన్ని విద్యు త్ బిల్లుల వసూలు కేంద్రాలు ఆదివారం సైతం పనిచేస్తాయని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. రమేష్ చౌదరి పేర్కొన్నారు. కోవూరులోని ట్రాన్స్‌కో కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌కో విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని అపరాధ రుసుము పడకుండా బిల్లులు చెల్లిం చుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆదివారం సైతం నిర్వహిస్తున్న ఈ బిల్లుల కేంద్రాలను విద్యుత్ వినియోగదారులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.

## గౌరవరంలో నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు



**కావలి, డిసెంబర్28 ప్రభాతవార్త :** కావలి రూరల్‌మండలం గౌరవరం గ్రామంలో నాటుసారా తయారీ కేంద్రాలపై శనివారం కావలి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.శ్రీనివాసులు పోలీసుబృందంతో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గురునాథం రమణయ్యను అదుపులోకి తీసుకున్నారు. 2 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. 100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో కావలి పిఅండ్‌ఈయస్ఐ దేవిక, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ఆవశ్యకత ఎంతైనా అవసరం
## కావలి మున్సిపల్ కమీషనర్



**కావలి, డిసెంబర్28 ప్రభాతవార్త :** శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ఆవశ్యకత ఎంతైనా అవసరమని కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. కావలి పట్టణ రాజావీ ధిలోని ఓవెల్ మినర్వా పాఠశాలలో శనివారం సైన్స్‌లాంఛర్‌టును నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ శ్రావణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ప్రాథమికస్థాయినుంచే శాస్త్రసాంకేతిక విజ్ఞానంపై అవగాహన పెంపొంది ంచాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టులను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.శివప్రసాద్, డాక్టర్ నరేంద్రలు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఐ.శివయ్య, డిజియం శ్రీనివాసులు, ఎజిఎం జయదేవ్, హైస్కూల్ ఇన్‌చార్జి లత, ప్రైమరి ఇన్‌చార్జి సుమలత, ప్రీప్రైమరి ఇన్‌చార్జి రమ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమీషనర్ శ్రావణ్‌కుమార్‌ను దుశ్శాలువాతో సత్కరించారు.

## ఉలవపాళ్ల అంగన్‌వాడి కేంద్రంలో సెక్టార్ కార్యక్రమం



**దగదర్తి, డిసెంబర్28 ప్రభాతవార్త :** దగదర్తి మండలంలోని ఉలవపాళ్ల అంగన్‌వాడి కేంద్రంలో సెక్టార్ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సిడిపిఒ కె సౌజన్య పాల్గొని ప్రభుత్వం పంపిణి చేసిన పిపి-1, పిపి-2 బుక్స్‌ను కార్యక ర్తలకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎం సౌజన్య, 26 మంది అంగ న్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందు రోజే పెన్షన్లు పంపిణీ



**విడవలూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** పెన్షన్ దారులకు ఒకరోజు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లను పంపిణీ చేయాలని నిర్ణయించింది. మండలంలో పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో నగేష్ కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరం ఒకటవ తేదీ ఇవ్వాల్సిన పెన్షన్లు డిసెంబర్ నెల 31న సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు ఇవ్వడం జరుగుతుంది పెన్షన్ దారులు అందుబాటులో ఉండాలని కోరారు.

## పత్రాలు అందించండి సర్వే చేపడతాం : తహసీల్దార్




**విడవలూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** మండలం ముదివర్తి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతు భూముల సమస్యలపై రీ సర్వే గ్రామసభ కార్యక్రమం గ్రామ సచివాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న సంబంధిత పత్రాలను వీఆర్‌ఓకు పొందుపరచాలి తద్వారా భూమిని సర్వే చేయించుకుని శాశ్వత పరిష్కారం పొందాలని తెలియజేశారు. సోమవారం నుండి జరిగే రీ సర్వేలో రైతులందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మస్తాన్ భాష, రీ సర్వే డిటి విజయ్ కుమార్, వీఆర్వో గౌతమి, గ్రామ సర్వేయర్ వి.గంగాధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వంగడాలు అధిక దిగుబడులు శాస్త్రవేత్త ప్రసన్న



**విడవలూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** మండలం రామతీర్థం గ్రామంలో రైతులకు వేరుశెనగ పంట శిక్షణ కార్యక్రమం కోవూరు వ్యవసాయ శాఖ ఏడి సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పొదలకూరు అగ్రికల్చర్ రీ సెర్చ్ స్టేషన్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. ప్రసన్న రాజేష్ మాట్లాడుతూ రైతులు ఐ సి జి ఎస్ 1694 నూతన వంగడం రకం వేయడం వలన అధిక దిగుబడులు, చీడ పీడా తట్టుకునే శక్తి నూతన వంగడంలో ఉంది కాబట్టి ప్రతి రైతు 1694 రకాన్ని వాడాలని సలహాలు సూచనలు అందించారు. ఈ పంట కాల పరిమితం 100 నుండి 105 రోజుల్లో పంట వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పత్తిపాటి వెంకట కృష్ణయ్య, వి ఏ ఏ ఎం. సాయి మహేష్, ఎం. వెన్నెల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణి



**బిట్రగుంట డిసెంబర్ 28 ప్రభాతవార్త:** బోగోలు మండలం భవాని ఎడ్యుకేషనల్ సొసైటి స్వచ్ఛంద సేవాసంస్థ అధినేత డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు భవానిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం తెల్లవారు జామున రోడ్ మీద నిద్రిస్తున్న నిరుపేద లకు మరియు రైల్వేస్టేషన్,బస్టాండు నందు చలికి వణుకుతూ పడుకొని ఉన్నవారిని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సింహాద్రి, భవానిలు మాట్లాడుతూ తమ 25 వ సంవత్సర వివాహ వార్షికోత్సవం సందర్భంగా రోడ్ మీద చలికి వణుకుతూ ఉన్న వారికి దుప్పట్లు ఇచ్చి వారి దీవెనలు తీసుకున్నామని గత 25 సంవత్సరాలుగా ఆదరణ కేంద్రం ద్వారా ఎంతో మంది అనాధలకు సేవలందించామని మాకు ఇటువంటి అవకాశం కల్పించిన అందరికి ధన్యవాదములు తెలిపారు.

## 31న రూ.2.7కోట్ల పెంచన్లు పంపిణీకి సన్నాహాలు



**వలేటివారిపాలెం డిశంబరు 28, ప్రభాతవార్త :** ఈ నెల 31వ తేదీనే సామాజిక పించన్ల పంపిణీకి ప్రభుత్వం కసరత్తు చేస్తుందని స్థానిక ఎంపీడీవో నరేంద్రదేవ్ అన్నారు. మండలంలో 6562మంది ఎన్టీయార్ భరోసా పథకం ద్వారా ప్రతి నెలా లబ్దిపొందుతున్నారని ఆయన వివరించారు.తద్వారా మండలంలో రూ.2,72,31,500లు పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు. శనివారం ఆయన పలువురు పాత్రికేయులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీన నిర్వహించే ఈ కార్యక్రమం ఈ సారి జనవరి 1న కొత్త సంవత్సర దృష్ట్యా ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పించను పంపిణీ పూర్తి బాధ్యత సచివాలయ సిబ్బందిదే అన్నారు.అంగన్‌వాడీ సిబ్బంది కేవలం సహాయకులుగా మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు.ఈ విషయంలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదన్నారు.కొంతమంది అంగన్‌వాడీ కార్యకర్తలపై బారం మోపి ప్రేక్షకపాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలున్నాయని తెలిపారు. ఇది ఏమాత్రం సమంజసం కాదన్నారు.ఈ మేరకు సచివాలయాల డీడీఓలకి తగిన సూచనలు చేయాల్సి ందిగా కార్యాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు.ఈ నెల 30,31 తేదీలలో సిబ్బందికి ఎటువంటి సెలవులు అనుమతించేదిలేదన్నారు.30వతేదీనే బ్యాంకుల నుంచి నగదు ఉపసంహరణకు అనుమతించినట్లు ఆయన చెప్పారు. 31వ తేదీ ఉదయం 6గం॥ల నుంచి పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు.లబ్దిదారులు ఇందుకు సహకరించాలని ఎంపీడీవో నరేంద్రదేవ్ సూచించారు.

## శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థినీల జాతీయ సేవా పథకం



**ఇందుకూరుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం జగదేవిపేట గ్రామంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థినీలు జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా 3వ రోజు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.కిషోర్ కుమార్, విస్తరణ విభాగ ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ వి.శైలజ, హెల్త్ ఎడ్యుకేటర్ సీహెచ్ సుధాకర్‌రావు, ఎస్వి వ్యవసాయ కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య నిపుణులు ప్రజల ఆరోగ్య పరిస్థితిని విశ్లేషించారు. రక్త పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలతో పాటు వారి చిన్న చిన్న సమస్యలకు చికిత్సలను అందించారు. ఆధునిక వ్యవసాయ శిక్షణ కోసం రైతులచే వ్యవసాయ యాప్స్ వారి మొబైల్‌లో డౌన్‌లోడ్ చేయించడం జరిగింది. వ్యవసాయ యాప్స్ అయిన బిగ్ హాట్, పీఎం కిసాన్, ఫార్మ్ రైజ్, భరత్ అగ్రి వంటి యాప్స్ వారి మొబైల్స్‌లో డౌన్‌లోడ్ చేయించి వాటిని ఎలా వాడాలో వివరించడం జరిగింది.

## రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానాన్ని పరిశీలించిన దేవాదాయశాఖ ఇంజనీర్లు



**నెల్లూరు,డిసెంబరు28 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక దర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన పనుల ఎస్టిమేషన్,ప్లానింగ్ తరితర అంశాలను పరిశీలించేందుకు దేవాదాయశాఖ డిప్యూ టీ ఇంజనీర్ సిహెచ్.శ్రీనివాసరావు శనివారం ఆలయానికి చేరుకుని స్థలాన్ని పరి శీలించారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ సహాయ కమీషనర్, ఆలయ ఇఒ కోవూరు జనార్దన్‌రెడ్డి మాట్లాడుతు అమ్మవారి ఆలయంలో నూతన ధ్వజస్తంబ ఏర్పాటు,నూతన అన్నదాన భవన నిర్మాణం,నవగ్రహ మండప మండప స్థల మార్పు పునఃనిర్మాణం తదితర అంశాలపై తమకు నివేదికలు అందించేందుకు గుంటూరు నుండి ఇంజనీర్ల బృందం రావటం జరిగిందన్నారు. ఈమార్పులు, నూతననిర్మాణాల ఏర్పాటు తదితర అంశాలపై నివేదికలు, సలహాలను ఇంజ నీర్లు తమకు అందించారని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. స్థపతి ఎ.మురళీ, ఆలయ ప్రధాన అర్చకులు ఎస్.రఘురామమూర్తి, ఫణీంద్ర, ఆలనయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుట్టి పెరిగిన ప్రాంతానికి ఉచితవైద్య సేవలు అందించటం సంతృప్తి నిచ్చింది




**నెల్లూరు,డిసెంబరు28 ప్రభాతవార్త-విద్య** తాను పుట్టి పెరిగిన ప్రాంతానికి తన కుమారుడు డాక్టర్ గా వచ్చి ఉచిత వైద్యసేవలు అందించటం తనకెంతో సంతోషాన్ని, సంతృప్తినికి కలిగించిందిన జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నగర పరిశీలకులు గునుకుల కిషోర్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక 49వ డివిజన్ సంతపేట రావిచెట్టు ప్రాంతలో గునుకుల ఆధ్వర్యంలో, మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 300మందికి పైగా వివిద వ్యాధులతో బాదపడుతున్న బాధితులకు ఈసీజీ,రక్తపరీక్షలు, నిర్వహించిన మందులను ఉచితంగా పంపిణీ చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేదల జీవన ప్రమాణాలు మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో తమపార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ మెట్ట మెదటి సారిగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. వేములపాటి అజయ్ సూచనలతో తాము పుట్టి పెరిగిన 49,50 డివిజన్‌ల ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేయటం జరిగిందన్నారు.పేదలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటంతో తమకు సహకరించిన మెడికర్ హాస్పిటల్ యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తమ పార్టీ నాయకులు నూనె మల్లిఖార్జున యాదవ్,దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, సుందరరామిరెడ్డి, కృష్ణారెడ్డిలు ఈ క్యాంపుకు హాజరై వారి వారి సూచనలు , సలహాలు అందించటం మిక్కిలి సంతోషాన్ని కలిగించిందన్నారు. నేటి యాంత్రిక జీవితంలో వయస్సు తో సంబందం లేకుండా అందరూ అనేక రుగ్మతులకు గురి అవుతున్నారన్నారు. దీని నుండి బయట పడేందుకు క్రమం తప్పని వ్యాయామం, మితాహారం వంటి నియమాలు పాటిం చాలని కోరారు. అలాగే నిన్న విద్యుత్ చార్జీల తగ్గింపు పేరుతో వైకాపా నాయ కులు చేసిన ఆందోళన హాస్యాస్పదంగా ఉందన్నారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు కావాలని రద్దుచేవామని ఆదారాలు లేని మాటలు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఇకనైపా వైకాపా నాయకులు బాధ్యతగా మసలు కోవాలని లేకుంటే వచ్చేఎన్నికల్లో ఆ 11 స్థానాలు కూడా వచ్చే అవకాశం లేదన్నా రు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉన్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు నూనెమల్లికార్జుయాదవ్, కార్పొరేషన్ నాయకులు దుగ్గశెట్టి సుజయ్‌బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరా మిరెడ్డి, కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, అధికారి ప్రతినిధి కృష్ణారెడ్డి,స్థానిక నాయ కులు అనుదీప్, కరీం, కోలా విజయలక్ష్మీ, గునుకుల విజయలక్ష్మీ, శాంబవి, హైమావతి, యాసిన్, అజీజ్,రేవతి, తదితరులు పాల్గొన్నారు.

## విజయాడెయిరీలో ఉచితవైద్య వ్యాక్సినేషన్ శిబిరం




**నెల్లూరు,డిసెంబరు28 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక వెంకటేశ్వర పురంలోని విజయాడెయిరీలో డెయిరీ ఎండీ పిసీ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో రెయిన్‌బో సూపర్ స్పెషాలిటి హాస్పిటల్స్ ఉచిత మెగా వైద్య, వ్యాక్సినేషన శిబి రాన్ని నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు 200మందికి పైగా డెయిరీ సిబ్బందికిహాస్పిటల వైద్యులు వివిధరకాలపైన పరీక్షలను నిర్వహించి సలహాలతో పాటూ ఉచితంగా మందులను పంపిణీ చేవారు. ఈ సందర్భంగా డెయిరీ ఎండీ మాట్లాడుతు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు తమకు సహకరించిన హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. నేటి జీవితంలో అందరూ చిన్నవయస్సు లోనే అనేక శారీరక రుగ్మతులకు గురి అవుతున్నారని, దీనిని నివా రించేందుకు క్రమం తప్పని వ్యాయామం, మంచి ఆహారపు అలవాట్లు ఉపక రిస్తాయన్నారు. వైద్యశిబిరాల్లో మందులు ఉచితంగా ఇవ్వటంతో పాటూ వ్యాక్సి నేషన్‌ను కూడా అందించటం సంతోషంగా ఉందన్నారు. అనంతరం డెయరీ సిబ్బందికి టైఫాయిడ్ వ్యాక్సినేషన్‌ను అందించారు.ఈ కార్యక్రమంలో డెయిరీ ఫైనాన్స్ మేనేజర్ శ్రీనివాసరావు, మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి,అడ్మినిస్ట్రేటర్ శివయ్య, సిబ్బంది, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలపై సమగ్ర విచారణ చేస్తాం: తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు (విడవలూరు), డిసెంబర్ 28, ప్రభాతవార్త:** మండలం బొడ్డు వారి పాలెం గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సు గ్రామసభ కార్యక్ర మం తహసీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ భూహక్కు పట్టాదారులు ఎలాం టి సమస్యలు ఉన్నా ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో గ్రామ సభలో ద్వారా పరిష్కారం చర్య లు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను పరిశీలన చేయడం జరిగింది. ఈ సమస్యలపై సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాల్లో అగ్రగామి వీఎస్‌యూ



**వెంకటాచలం,డిసెంబర్ 28,ప్రభాతవార్త:** విక్రమ సింహపురి యూనివర్సిటీలో డిసెంబరు 27, 28 తేదీలలో (ఐఎస్ఓ 9001,14001) మొదటి సంవత్సరం సర్వేలన్స్ ఆడిట్ నిమిత్తం ఐఎస్ఓ వన్ టీమ్ సందర్శించింది. ఈ రెండు రోజులపాటు, ఐక్యుఎయస్ డైరెక్టర్ ఆచార్య అందే ప్రసాద్ గారు ఆధ్వర్యంలో టీమ్ అధిపతి, లీడ్ ఆడిటర్ అయిన కె.వి. హరగోపాల్ గారు యూనివర్సిటీలోని నాణ్యత ప్రమాణాలు, విధానాలు, నిర్వహణ పద్ధతులు, మౌలిక వసతుల ప రంగా ఐఎస్ఓ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నతమైన పరిశీలన నిర్వహించారు. ఈ సందర్శనలో కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, ఫిజిక్స్, మెరైన్ బయాలజీ విభాగాలను ఎగ్జామినేషన్,సెంటర్ లైబ్రరీ, కంప్యూటర్ సెంటర్, ల్యాబ్స్‌ను సందర్శించి విభాగాల అధిపతులతో సంభాషించారు. యూనివర్సిటీ అభివృద్ధికి పలు సూచనలు ఇచ్చి సంతృప్తి వ్యక్తంచేశారు.అనంతరం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కరరావు గారిని కలిసి ఐఎస్ఓ టీమ్ అధిపతి కె.వి.హరగోపాల్ గారు ఐఎస్ఓ 1వ సంవత్సర సర్వేలన్స్ కొనసాగింపు సర్టిఫికేట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఎస్ విజయ భాస్కర రావు గారుమాట్లాడుతూ ఇది నాణ్యతా ప్రమాణాలు పాటించడంలో మన బృందం కృషి, అంకితభావానికి నిదర్శనం. ఐఎస్ఓ ప్రమాణాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయం అన్ని విభాగాల్లోనూ అమలు చేయగలిగిన నాణ్యతా విధానాలు విద్యార్థులు, అధ్యాపకులు,సిబ్బందికి మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు దోహదపడతాయి. ఇది భవిష్యత్తులో మరింత విజయాలను అందించేందుకు మోటివేషన్‌గా పనిచేస్తుంది,అని చెప్పారు. అనతరం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె సునీత గారు మాట్లాడుతూ "ఈ ఐఎస్ఓ సర్టిఫికేషన్ ప్రక్రియలో ప్రతి విభాగం అంకితభావంతో పనిచేయడం ద్వారా విశ్వవిద్యాలయం మరింత ఉన్నతమైన ప్రమాణాలను చేరుకుంది. ఇది మన నిర్వహణ విధానాలకు, మౌలిక వసతుల మెరుగుదలకు,విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నిలిచే ప్రయత్నాలకు ప్రతిఫలంగా భావించ వచ్చు. ఇలాంటి విజయాలు విశ్వవిద్యాలయ ప్రతిష్టను పెంచడమే కాకుండా, అన్ని వర్గాలకు ప్రేరణనిస్తూ తదుపరి లక్ష్యాలను చేరుకోవడానికి మార్గదర్శకంగా నిలుస్తాయి, అని అన్నారు. అలాగే ఐక్యుఎయస్ డైరెక్టర్ ఆచార్య అందే ప్రసాద్ గారు మాట్లాడుతూ ఐఎస్ఓ టీమ్ అందించిన సూచనలను జాగ్రత్తగా పాటించి, మరింత మెరుగైన ప్రమాణాలను సాధించేందుకు ఐక్యుఎయస్ విభాగం అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. "మన నాణ్యతా ప్రమాణాలను నిరంతరం మెరుగుపరచి విద్యార్థుల ప్రగతికి అవసరమైన అన్ని వనరులను అందించేందుకు కృషిచేస్తాము" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ గారికి, పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్ .మధుమతి పాల్గొనారు.

## సామాన్యురాలి ఫోన్‌కు స్పందించిన ఎమ్మెల్యే



**ఉదయగిరి, డిసెంబర్ 28, ప్రభాతవార్త** ఉదయగిరిశాసనసభ్యులు కాకర్ల సురేష్ ఒక సామాన్యురాలి ఫోన్‌కు తక్షణమే స్పందించారు. వెంటనే అధికారులను పరుగు పెట్టించారు. పేదల కోసం పని చేసే శాసనసభ్యులు అని మరో సారి నిరూపించారు. వివరాల మేరకు వరికుంటపాడు మండలం భోగ్యం వారిపల్లి గ్రామానికి చెందిన సాకే మౌనిక సొంత గృహం నిర్మించుకుంది. విద్యుత్ మీటర్ కోసం ఆరు నెలల క్రితం దరఖాస్తు చేసుకుంది. బాధితురాలి కుటుంబంలో అందరూ మహిళలే కుటుంబ పెద్దదిక్కు లేకపోవడంతో అన్నింటికి ఆడవాళ్లే తిరగడం తప్పనిసరి అయింది. ప్రతి రోజు తన తల్లి, తాను కూలి పనికి వెళ్తే కాని జరగని పరిస్థితి. ఈరోజు రేపు అంటూ ఉదయగిరి విద్యుత్ అధికారులు ఆరు నెలలుగా కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారు. ఇల్లు వదిలి తన దినసరి కూలీ వదిలి ఉదయగిరి విద్యుత్ కార్యాలయం చుట్టూ తిరిగి విసుగు చెందిన ఆమె శనివారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ఫోన్ చేసి తన వెళ్ళబోసుకుంది. ఉదయగిరి విద్యుత్ కార్యాలయం దగ్గర నుంచే ఫోన్ చేసి చెప్పడంతో ఆయన వెంటనే స్పందించారు. విద్యుత్ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. అధికారులు బాధితురాలు మౌనికకు ఫోన్ చేసి సోమవారం మీ ఇంటి దగ్గరకు వస్తున్నాం మీ సమస్య పరిష్కారం చేస్తాం అనిచెప్పడంతో బాధితురాలు ఎంతోసంతోషంగా వెనుతిరిగింది. శాసనసభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది. సామాన్యురాలి ఫోన్‌కు స్పందించిన శాసన సభ్యుల తీరుకు నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## విద్యార్థులతో సమావేశమైన జడ్పీచైర్మన్ ఆనం అరుణమ్మ



**ఉదయగిరి, డిసెంబర్ 28, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని బిజ్జం పల్లి ప్రభుత్వ హైస్కూల్‌ను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ శని వారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల నమోదు శాతం పెంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. రాబోవు ఎస్ఎస్‌సీ పరీక్షలలో పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## భాషా గణితంపై పునాది బలంగా ఉండాలి



**వెంకటాచలం,డిసెంబర్ 28,ప్రభాతవార్త:**1, 2 తరగతుల్లో భాష,గణిత ఎ రంగా పునాది బలంగా ఉం టే పిల్లలు అద్భుత మైన టువంటి ఫలితాలను సా ధిస్తారని సమగ్రహ శిక్షణ జిల్లా విద్యా శాఖ అధికారి ఆర్.బాలాజీ గొలగమూడి దగ్గర ఉన్న ఇండియన్ ఇన్సి టిట్యూట్ ట్రావెల్స్ మేనేజ్మెంట్ నందు జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రామానికి జిల్లా విద్యా శాఖ అధికారి ఆర్ బాలాజీ రావు హాజర య్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక భాష,గణితం పై పునాది బలంగా ఉంటే పిల్లలు అద్భుతమైనటువంటి ఫలితాలను సాధించగలుగుతారని ,విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతుల బాధ్యత ఉపా ధ్యాయులు అందరి పైన ఉన్నదని చదువు ఒకటే విద్యార్థుల భవిష్యత్తును మార్చగలదని సూచించారు.ఈ ట్రైనింగ్ ఉపాధ్యాయులకు ఎంతో చక్కగా ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులందరూ ప్రాథమిక తరగతుల్లోని విద్యార్థులందరికీ తరగతికి తగిన సామర్థ్యాలు సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్షణ అకడమిక్ మానిటరింగ్ అధికారి గారు శ్రీ జి.సుధీర్ బాబు గారు రిసోర్స్ పర్సన్స్ మరియు సి ఆర్ ఎంటి డి మస్తానయ్య పాల్గొనడం జరిగింది.

## నేను విసిరిన సవాల్‌కి సమాధానం ఏది..?

### - మౌనంగా ఉంటే వదిలి పెట్టేదేలే

### - సోమిరెడ్డి పై సెటైర్లు వేసిన కాకాణి



**నెల్లూరు రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త** గత కొంతకాలంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అవినీతి చేస్తున్నాడంటూ మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి సవాళ్ల మీద సవాళ్లు విసరుతున్నారు. నెల్లూరు సాయిరాం నగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం కాకాణి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఓటు మీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దండకాలు మొదలు పెట్టాడని తెలిపారు. ఇదే విషయం 18 రోజుల ముందు విలేకరుల సమావేశం పెట్టి అవినీతి చేయలేదని సోమిరెడ్డి కాణిపాకంలో ప్రమాణం చేస్తారా అని ప్రశ్నించారు. కాకాణి చేసిన ఆరోపణలకు ఎలాంటి సమాధానం చెప్పకుండా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మౌనం వహిస్తున్నారని మౌనం వహిస్తే అవినీతి చేసింది నిజమేనని ఒప్పుకోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ప్రజాక్షేత్రంలో సోమిరెడ్డి అవినీతిని బట్టబయలు చేయడమే తన లక్ష్యమని అన్నారు. అవినీతి రహిత ప్రభుత్వం అని చెప్పుకుంటున్న చంద్రబాబు సోమిరెడ్డి వ్యవహారంలో వాట్సాప్ డేటా తీస్తే ఆయన అవినీతి బాగోతం బయటపడుతుందని తెలిపారు. నేను చేసిన ఆరోపణలకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమాధానం ఇవ్వకపోతే అవినీతి జరిగింది వాస్తవం అనే దాన్ని ఒప్పుకున్నట్టే అని ప్రశ్నించారు.

## ఘనంగా "అవెన్యూ" పాఠశాల క్రీడా దినోత్సవ వేడుకలు



**నెల్లూరు,డిసెంబరు28 ప్రభాతవార్త-విద్య** శనివారం నగరంలోని స్థానిక ఏసీ సుబ్బారెడ్డి కీడాప్రాంగణంలో అవెన్యూ సీనియర్ సెకండరీ పాఠశాల 2024-25 వార్షిక క్రీడాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిధిగా కెనరా బ్యాంక్ రీజనల్‌హెడ్ ఏ.నాగరాజు పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను లాంచనంగా ప్రారంభించారు. విశిష్ట అతిధులుగా జిల్లా క్రీడాధికారి ఆర్‌కే.యతిరాజ్, డికె కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ సి.విజయకళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇటువంటి క్రీడా దినోత్సవాలు నిర్వహించటం వలన విద్యార్థుల్లో మానశిక, శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. నేటి యాంత్రిక జీవితంలో చిన్నారులు చిన్నతనంలోనే అనేక శారీరక రుగ్మతులకు గరి అవుతున్నారని, వీటిని నివారించేందుకు అందరూ క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనాలని కోరారు. క్రీడల్లో రాణించే వారు అన్నీ రంగాల్లో ఉత్తమంగా ఉంటారన్నారు. అలాగే విద్యార్దులు అంరదూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని , ఓడిపోయిన వారు తిరిగి ప్రయత్నించాలన్నారు. పాఠశాల అధ్యక్షులు రామకృష్ణ, ఉపాధ్యక్షులు దివ్యరెడ్డి, కరస్పాండెంట్ కృష్ణ చైతన్యలు మాట్లాడుతు తమ విద్యాసంస్థల్లో విద్యార్దులను చదువుతోపాటూ క్రీడలు, సాంస్కృతిక కార క్రమాలు అన్నింటిలో ప్రత్సోహించటం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇటువంటి అనేక కార్యక్రమాలు నిర్వహిం చేందుకు అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. అనంతరం విద్యార్దులకు యోగా ,కరాటే, పరుగుపందెం, నృత్యం వంటి వాటిలో పోటీలను నిర్వ హించి ఉత్తమంగా నిలిచిన వారికి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాద్యాయులు కరిముల్లా, ప్రవీణ్, సుకృత,పాఠశాలల చైర్మన్‌బాబునాయుడు, డీన్ కళాకృష్ణ స్వామి, ప్రదానోపాధ్యాయులు శ్వేత సంద్యాయ, సురేష్ పాల్గొన్నారు.

## ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**అల్లూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త:** శ్రీ గంగమ్మ శ్రీ కలుగోళమ్మ శ్రీ పోలేరమ్మ ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అల్లూరులోనీ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నివాసంలో విష్ణువర్ధన్ రెడ్డి ఆయన అనుచరులు చేతుల మీదుగా నిర్వహించారు ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి ఉత్సవ ఏర్పాట్లపై గ్రామ పెద్దలు కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ముగ్గురమ్మల గ్రామోత్సవానికి రాష్ట్రస్థాయిలోనే ప్రాముఖ్యత ఉందని అందరూ కలిసి ప్రతి ఏట నిర్వహించే విధంగా ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ పండుగ నెలలో డిసెంబర్ 31 మంగళవారం నిర్వహించే అమ్మవార్ల గ్రామోత్సవాన్ని ప్రజలందరూ తిలకించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని అమ్మవార్ల గ్రామోత్సవంలో అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు సహకరించాలని స్థానికంగా పుట్టి పెరిగి ఇతర ప్రాంతాల్లో స్థిరపడి ఉన్న వారు అమ్మవార్ల ఉత్సవాన్ని తిలకించేందుకు రావటం ఆనవాయితీగా వస్తుందని ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులు పొందాలని సాంస్కృతి కార్యక్రమాలు మ్యూజికల్ ఈవెంట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సంగం హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్



**సంగం డిసెంబర్ 28ప్రభాతవార్త** సంగం జెడ్పి హైస్కూల్‌లో సౌత్ ఇండియన్ సైన్స్ ఫెస్టివల్‌లో భాగంగా పాఠశాల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్నినిర్వహించారు.ఈకార్యక్రమాన్ని జిల్లా మ్యూజియం క్యూరేటర్ సుబ్రమణ్యం,హెడ్‌మాష్టార్ బుజ్జయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్దులు పలు ప్రయోగాలను ప్రదర్శించారు. అనంతరం క్యూరేటర్ సుబ్రమణ్యం మాట్లాడుతు విద్యార్దులలో సృజనాత్మకతను పెంపొందించాలంటే ఇటువంటి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో దోహదపడుతాయని అన్నారు. ప్రయోగాలు చేసిన విద్యార్దులను అభినందించారు.ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.



## మెకానికల్ టెక్నిషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా షేక్.యజ్దాని బాషా



**బుచ్చి డిసెంబర్ 28 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మెకానికల్ టెక్నిషియన్స్ వెల్ఫేర్అసోసియేషన్ అధ్యక్షులుగా షేక్.యజ్దానిబాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గౌరవాధ్యక్షులుగా షేక్‌మన్సూర్ అహ్మద్,ఉపాధ్యాక్షుడిగా షేక్.ఫిరోజ్ అహ్మద్,కోశాధికారిగా పోకలశ్రీనివాసులు,కార్యదర్శిగా షేక్‌జమీర్, సంయుక్త కార్యదర్శిగా అన్నం శ్రీనివాసులు,కార్యవర్గసభ్యులు ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యజ్దానిబాషా మాట్లాడుతు బుచ్చిరెడ్డి పాళెం నగరపాలక పంచాయితీలో సుమారు 2 వందల కుటుంబాలు మెకానిక్, ఆటోఎలక్ట్రికల్ లేత్, వెల్డింగ్, టింకరింగ్, ట్రక్కుల తయారీ, పెయింటింగ్,పంచర్ ,వరికోత మిషన్ల రిపేరు చేస్తు జీవనం సాగిస్తున్నారని అన్నారు. వారి సమస్యల సాదనకోసం మెకానికల్ టెక్నిషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా పరిష్కరిం చేందుకు కృషి చేస్తా మని అన్నారు. నూతన కమీటిని అభిమానులు అభినందనలతో ముంచెత్తారు

## విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

**నెల్లూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** ఆదివారం సెలవు అయినప్పటికి జిల్లాలోని అన్ని విద్యుత్ బిల్లులు వసూళ్ల కేంద్రాలు తెరిచి ఉంటాయని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని వినియోగదారులు బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ఎస్పీడీసీఎల్ కస్టమర్ యాప్ ద్వారా ఇంటి నుంచే విద్యుత్ సర్వీస్ నెంబర్‌ను యాప్‌లో రిజిస్టర్ చేసుకుని కూడా బిల్లు చెల్లించవచ్చన్నారు. గూగుల్‌లో ఏపీఎస్పీడీసీఎల్ బిల్ పేమెంట్ అని టైప్ చేసి 13 అంకెల సర్వీస్ నెంబర్‌ను, క్యాప్చను ఎంటర్ చేసి సబ్మిట్ చేసి, తర్వాత స్క్రీన్‌పై బిల్‌డెస్క్ వస్తుంది బిల్ డెస్క్ పై నొక్కగానే మన సర్వీస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు చూసుకుని సబ్మిట్ చేసిన తర్వాత క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్,యూపీఐ, ఫోన్ పే ద్వారా ఇంటి నుండే బిల్లులు చెల్లించవచ్చని తెలియజేశారు. ఈ పద్ధతిచాలా సులభతరం అని కావున వినియోగదారులు ఇంటి నుండి చెల్లించవచ్చని ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి : ఎమ్మెల్యే



**వలేటివారిపాలెం డిశంబరు 28, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారి దేవాలయాన్ని శనివారం కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు గౌరీ, నరసింహాచార్యులు ఎమ్మెల్యేచే స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు.అనంతరం ఆయన ఆలయ పరిసరాల్లో పర్యటించారు.భక్తులకు అం దుతున్న సౌకర్యాలను ఆరా తీశారు.ఇటీవల షాపుల ఎదుట ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన ధరల బోర్డులను పరిశీలించారు.అంగళ్ల నిర్వాహకులు ఏ వస్తువులను నిర్దేశిత రేట్లకు మించి అమ్మరాదని,అమ్మకాలలో లోపాయికారితనంగా వ్యవహ రించరాదని సూచించారు.పార్కింగ్ రుసుము వసూళ్ల వివరాలను పరిశీలించు నిమిత్తం పలు చర్యలు చేపట్టారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిందిగా ఆలయ డిప్యూటీ కమీషనర్ సాగర్‌బాబుకు సూచించారు.ఇందులో ఎటువంటి అసౌకర్యం ఎదురైనా ఉపేక్షించేదిలేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఎం.నాయుడు, తెదేపా కందుకూరు మండల అధ్యక్షులు నార్నె రోశయ్య,పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,స్థానిక నేతలు కాకుమాని హర్ష,పెగడా మోహన్ పాల్గొన్నారు.

## వరిలో ఎన్నువల్ల రైతులు బాదపడనవసరం లేదు



**కలిగిరి, డిసెంబర్28, ప్రభా తవార్త;** ఇటీవల కురిసిన బారీ వర్షాల వల్ల వరిలో త్వరగా ఎన్నువ చ్చిందని దానివల్ల రైతుసోదరులు ఆందోళన చెందవలసిన పనిలేదని వ్యవసాయశాఖ వింజమూరు డివి జనల్ అధికారి రామిరెడ్డి, కలిగిరి మండల వ్యవసాయాధికారి సురేషబాబు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. వీరిరువురూ మాట్లాడుతూ కలిగిరి, వింజమూరు,కొండాపురం, జలదంకి మండలాల్లో వరి నాటిన రైతుల పొల్లాల్లో నెలతి రక్కముందే వరిలో అక్కడక్కడా ఎన్నులు కనిపిస్తున్నాయన్నారు. దీనితో రైతన్న ఆందోళన చెందుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.రైతులకోరిక మేరకు రైతుల తోకలసి వరిపైరులను పరిశీలించడం జరిగిదన్నారు. అయతే వరిలో ఎన్నుకు కారణం.గత రెండునెలలుగా అధికంగా వానలు పడడమేనన్నారు. దీనివల్ల భూమిలో చల్లదనం అధికమై వేడిశాతం తగ్గిపోయిందన్నారు. దీనివల్ల పైరులో పోషకాలు లోపించి పైరు నాటిన నెలరోజులకేఎన్నురావడం జరిగిందన్నారు.పైన తెలిపిన మండలాలల్లోరైతులు అధికంగా ఆర్,యన్ ఆర్ 15048;ౌ.యన్.యం.1638 రకాలు నాటినట్లుతెలిసిందన్నారు.ఈ పైర్లకు వేడిశాతం అధికంగా కావాలన్నారు .అధిక చల్లదనంవల్ల వరిలో త్వరగా ఎన్నురావడం జరిగిందన్నారు.దీనివల్ల రైతన్న ఆందోళన చెందవలసిన పనిలేదన్నారు. ఎన్ను నివారణకు మొదట వరిపైరులో నీటిశాతం సాద్యమైనంతగా తగ్గించాలన్నారు.నీరు తగ్గిన వెంటనే ఎకరాకు ఒకబ స్తావంతున యూరియా పిచికారీ చేయాల న్నారు.మరలా వారం రోజుల తరువాత ఎకరాకు ఒకకట్ట యూరియాతోపాటు అరకట్ట పోటాష్‌కూడా కలిపిపైరుపై చల్లాలన్నారు.రైతులు ఈపద్దతులు పాటించినచోవరిలో పిలకలు పుట్టుకొన్ని అదిక దిగు బడి వస్తుందని వ్యవసాయాదికారులు తెలిపారు.

## లైఫ్ సర్టిఫికేట్లు తప్పనిసరిగ అందజేయాలి



**కోవూరు, డిసెంబరు28 ప్రభాతవార్త :** ప్రభుత్వం ద్వారా పెన్షన్ తీసుకునే పెన్షన్‌దారులు తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్లను ఫిబ్రవరి 28లోగా అందించేలా తగుచొరవ తీసుకోవాలని సబ్ ట్రెజరీ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. కోవూరులోని కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ జనవరి 1వతేది నుంచి ఫిబ్రవరి 28 వరకు పింఛన్‌దారులకు ఈ అవకాశం కల్పించడం జరిగిందన్నారు.ఆ విధంగా లైఫ్ సర్టిఫికెట్లు అందజేస్తేనే వారికి పెన్షన్ ఆగకుండా కొనసాగుతుందన్నారు. సర్టిఫికెట్ ఇవ్వకపోతే పింఛన్ ఆగిపోతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పింఛన్‌దారులు సకాలంలో సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. ముఖ్యంగా ఆఫీస్‌కు రాలేని పింఛన్‌దారులు జీవన్ ప్రమాణ్ పోర్టల్‌లో నమోదు చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. దీంతో పాటు పోస్టుమ్యాన్ దగ్గర కూడా లైఫ్ సర్టిఫికెట్‌కు సంబంధించి వేలిముద్ర వేయించుకునే అవకాశం ఉందని, దానిని కూడా వారు ఉపయోగించుకోవాలన్నారు.

## పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సస్పెండ్

**బిట్రగుంట డిసెంబర్ 28 ప్రభాతవార్త:**బోగోలు మేజర్ పంచాయతీ పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ గతంలో ఇంచార్జి కార్యదర్శిగా పనిచేసిన ఎం.విజయలక్ష్మి ని సస్పెండ్ చేస్తూ డిపిఒ శ్రీధర్ రెడ్డి ఉత్తరువులు జారిచేసారు.గత రెండు నెలల క్రితం పలు అవతవకలు ఇంచార్జి కార్యదర్శి గా ఉన్నప్పుడు పాల్పడ్డారని మాజీ ఎంపిటీసి చిలకపాటి వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడంతో దీనిపైన కావలి డీల్ పి ఓ విచారణ చేపట్టగా అనివేదిక ఆధారంగా జిల్లా డిపిఒ సస్పెండ్ చేసారు. గ్రామ పంచాయతీ తీర్మానలు, నుడాపరిధిలో లేఅవుట్ ల అనుమతులు లలో కూడా అక్రమాలకు పాల్పడ్డారారని, అక్రమార్జనకు ఒడిగాటారని అభియోగాలు ఉన్నాయి.